విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

జోరెపల్లిలో ఇంటింటింటికి జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - రాపూరు : ఇంటింటా ఆరోగ్యం ఇంటి వద్ద కే డాక్టర్ రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షా క్యాంప్ రాపూరు మండ లం లోని జోరెపల్ల గ్రామసచివా లయ ప్రాంగణంలో రాపూరు మండల అభివృద్ధిఅధికారి అప్పాజీ అద్వార్యాన రాఘవ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ము ఖ్య అతిధులుగా పాల్గొన్నా మండల ప్రముఖులు సుదీర్ఘ రాజకీ యకుటుంబ సభ్యులు మండల వైఎస్ఆర్ సీపీ అధ్య క్షులు పాపకన్ను దయాకర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చెర్మన్,ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోన దేవస్థాన పాలకవర్గ మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి,మండల జెసిఎస్ ఇంచార్జ్ దందోలు లక్ష్మీ నారా యణరెడ్డి,మండలనాయకులు, పెనుబర్తి స్థానికులుకొప్పలలీలా మోహన్ రెడ్డి,సర్పంచ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాపూరు మం డల వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ సూర్య దర్మేంద్ర, డాక్టర్ అంజలి, డాక్టర్ లు మమత, మధుసూ ధన రావు,డాక్టర్ సుదర్శనం, సిబ్బందితో ఎఎ న్ఎం లతో జగనన్న అరోగ్య సురక్షా క్యాం ప్ నిర్వహించిన కార్యక్ర మం లోపాపకన్ను దయాకర్ రెడ్డి, నెల్లూరు రవీంద్రా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్ర మములో వైఎస్ ఆర్ సిపి నాయకులు, ఎఎన్ఎం లు, సచివాలయం సిబ్బంది, పంచా యతీ కార్యద ర్శులు, వాలంటీ ర్లు,అంగన్వాడి సిబ్బంది కార్యక ర్తలు,ఆశా సిబ్బంది సచివాల యం పరిధి ప్రజలు పాల్గొన్నారు.

ఆసియాబుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అపోలో వైద్యులు డాక్టర్ వేదమూర్తి రెడ్డి స్థానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజిస్ట్ డాక్టర్ పి.వేదమూర్తి రెడ్డి ప్రతిష్మాత్మక రికార్డులను సొంతం చేసుకున్నారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో పాటూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోనూ స్థానం పొందారు. 2021వ సంవత్సరంలో 46 ఏళ్ల రోగి శరీరంలోని కుడి ప్రక్కన అడ్రినల్ గ్రంథిలో13 సెంటీమీటర్లమైలోలైపోమా అనే పెద్ద కణతిని ఎలాంటి కోత లేకుండా లాపరోస్కోపీ ద్వారా విజయవంతంగా డాక్టర్ వేదమూర్తి రెడ్డి తొలగించారు.ఈ విషయాన్ని డాక్టర్ వేదమూర్తి రెడ్డి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి తెలియజేయగా వారు పరిశీలించి ఈ విషయాన్ని ఈ ఏడాది ఆగస్టు 24న నిర్ధారణ చేశారు. గతవారం డాక్టర్ వేదమూర్తి రెడ్డికి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ధృవపత్రంతో పాటూ అవార్డును అందజేశారు.

ఏటిఎంలో పోగలు.. భయంతో జనం పరుగులు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు పట్టణంలోని మైన్ సెంటర్లో కో రాబిల్డింగ్ లో ఏర్పాటు చేసి యున్న ఎస్ బి ఐ ఏ టిఎం లో ఉదయం 11 గంటల ప్రాంతం లో బొక్క సారిగా దట్టమైన పో గులు వ్యాపించటంతో భయం తో పరుగులు తీసిన జనం.వెం టనె విద్యుత్ వారికి తెలిపి విద్యుత్ సరఫరా అపి వెయడం తో,పెను ప్రమాదం తప్పిందని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే జరిగిందని, నగదు, మిషనరీ సేఫ్ అని తెలియజెసారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా మళ్లీ చేవూరు దేవకుమార్ రెడ్డి



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాల పైగా అపార రాజకీయ అనుభవం కలిగిన చేవూరు. దేవకుమార్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నటువంటి వ్యక్తి. దివంగత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నేదురుమల్లి.జనార్దన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా వుంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కీలకమైన ప్రత్యేక పాత్ర పోషించి అనేకమందిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్ది ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణ విలువలను కలిగి రాజకీయ నేతగామహోన్నతవ్యక్తిత్వం కలిగిన వ్యక్తి .కాంగ్రెస్ పార్టీ ఇతర రాజకీయ పార్టీల నేతలందరీ ప్రత్యేక గుర్తింపు అభిమానాన్ని సొంతం చేసుకున్ననాయకులు చేవూరుదేవకుమార్ రెడ్డి..అలాగే నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులుగా సీ.వీ.శేషారెడ్డి, ఉడతా. వెంకట్రావు పీసీసీ ప్రధాన కార్యదర్శిగా చేవూరు.శ్రీధర్ రెడ్డిలను నియమించినందుకు చేవూరు దేవకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆదేశాలను సూచనలను పాటించి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో బలోపేతం చేసేందుకు పార్టీ పూర్వ వైభవానికి తీసుకెళ్లేందుకు ఉన్నామని తెలిపిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.

నేటి నుంచి మానసా దేవి ఆలయంలో దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి శ్రీ మానసా దేవి ఆలయంలో ఈనెల 15 నుంచి దసరా మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 24వ తేదీ ఉదయం 10:30 కు దాతలు చల్ల మాలకొండయ్య, చల్లా చిన్న వెంగయ్య ల దాతృత్వంతో ఉత్తర, తూర్పు రాజ ద్వారము లు ప్రారంభోత్సవం నిర్వహిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

దావన మడుగులో ప్రతి అడుగు ప్రజల కోసం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: ప్రతి అడుగు ప్రజల కోసం 35వ రోజు దారమడుగు పల్లెపాలెంలో జరిగిందని కోవూరు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలారెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని దారుమడుగు గ్రామంలో ఆయన ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పోలవరం రెడ్డి శ్రీనివాసరెడ్డి శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఈ గ్రామాన్ని అభివృద్ధి చేశారని చెప్పడం జరిగిందన్నారు. గ్రామంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏ అభివృద్ధి జరగలేదని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. జిల్లాలో మొదటి పంట వేయవద్దని సోమశిల ప్రాజెక్టులో తగినన్ని నీళ్లు లేవని చెప్పడం ఇరిగేషన్ ఎస్సీ కృష్ణమోహన్ తెలపడం ఆశాస్పదమన్నారు.రైతుల నీటి అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రభాకర్ రెడ్డి నత్తల హరికృష్ణ జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య బాబుల్ రెడ్డి రామచంద్రయ్య సుబ్బారావు మహేంద్ర గోపి భాస్కర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు: సిపిఐనగర సహాయకార్యదర్శి సిరాజ్



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని విధంగా కరెంటు చార్జీల భారాలను మోపారని సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సిరాజ్ విమర్శిం చారు. జన్నత్ హుస్సేన్ నగర్ పెట్రోల్ బంక్ వద్ద వామ పక్ష నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారుపెంచిన కరెంటు చార్జీలు తగ్గించే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో 16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికలు అయిన తర్వాత అధికార దాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం ఆదాని లాంటి ధనవంతులకు లాభం చేకూర్చే విధంగా స్మార్ట్ మీటర్లు తయారీ అప్పజెప్పడం బిజెపి తానా అంటే తందానా అనడం సిగ్గుచేటు పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి స్మార్ట్ మీటర్లు, మోటార్లకు మీటర్లు ప్రక్రియ మానుకోకపోతే 2024 ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనిహెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, రెండవ డివిజన్ సిపిఐ కార్యదర్శి షబ్బీర్,వెంకటేశ్వర్లు, సయ్యద్, రియాజ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ టిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ అభినందన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు లోతూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నూతనంగా ఎన్నికైన వైయస్సార్ టిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి వారిని అభినందించారు.జిల్లాలో వైయస్సార్ టిఎఫ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షులు నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి మునీర్ జాన్,లకు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సిద్దా యానాదిరెడ్డి,వైఎస్ఆర్టి ఎఫ్ రాష్ట్ర నాయకులు వాసు, శివ శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరి.. బాబు అవినీతిలో మీ వాటా ఎంత?-ఎంపీవిజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:చంద్రబాబు అవినీతిలో పురందేశ్వరి వాటా ఎంత అని రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి ప్రశ్నించారు. రెండు రోజులు నెల్లూరు జిల్లాలోని 8 నియోజకవర్గాల నాయకులు కార్య కర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అనంతరం ఆయన మీడి యాతో మాట్లాడుతూనెల్లూరు జిల్లాల్లో వైఎస్సార్సీపీ క్లీన్‌స్వీప్ చేస్తుంది. మా పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా లోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు నిర్వహించాం సమస్యలను గుర్తించి పరిష్కరించేలా ఈ సమీక్షలు నిర్వహిస్తున్నాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకుల నుంచి కూడా సమస్యలను తెలుసు కునే ప్రయత్నం చేస్తున్నాం. వారి నుంచి మంచి ఇన్‌పుట్ వచ్చింది. వాటినన్నటినీ క్రోడీకరించి సామాన్యులకు ఇంకా మెరుగైన సేవ అందించేందుకు కృషి చేస్తాం. నెల్లూరు లోక్‌సభ నుంచి వేమిరెడ్డి ప్రభా కరరెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ అధ్యక్షుల వారు నిర్ణయం తీసుకుంటారు. గతంలో పాత నెల్లూరు జిల్లాలో పది స్థానాలూ గెలుచుకున్నాం. రాబోయేఎన్నికల్లో కొత్త నెల్లూరు జిల్లాలో 8 అసెంబ్లీ నియోజక వర్గాలు గెలుచుకుంటాం అని విజయసాయి రెడ్డి అన్నారు. డ్రామాలు సరే బాబు నిర్దోషి అని చెప్పడం లేదు చంద్రబాబు గొప్ప నాయకుడు, చాలా నీతిమంతుడని నిన్నటివరకు ఆ పార్టీలో చాలామంది చెప్పు కొచ్చేవారు. హైదరాబాద్, అమరావతి నిర్మించాడని ప్రచారాలు చేసుకున్నారు. ఈ ప్రచారాలన్నీ ప్రయోజనం లేదని టీడీపీ ఒక నిర్ణయానికి వచ్చిందన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగాలేదని, స్కిన్ ఎలర్జీ వచ్చిందని, వేడి నీళ్లు లేవని, దోమలు కుడుతున్నాయనే వ్యూహం వేశారని విమర్శించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలుపురందేశ్వరి పార్టీ గుర్తు ఎల్లో లోటస్.బీజేపీ గుర్తు శాఫ్రాన్ లోటస్,అమిత్ షా చాలా కాళీగా ఉన్నట్లు,ఆయనేలోకేశ్‌ని పిలిపించు కున్నట్లు లోకేశ్ చెప్పుకుంటున్నాడు. లోకేశ్ చెప్పే దాంట్లో వాస్తవం ఎంత అనేది ఒరిజినల్ బీజేపీ వాళ్లు చెప్పాలి. ఒరిజినల్ బీజేపీ వేరు ... ఆంధ్రరాష్ట్రంలో పురందేశ్వరి ఆధ్వర్యంలో ఉన్న బీజేపీ వేరు. బీజేపీ అంటే ప్రతి ఒక్కరికి గుర్తుకు వచ్చేది ఆర్టికల్ 370 రద్దు. బాబు మింగేసిన రూ.370 కోట్ల అవినీతిని సమర్థించే పార్టీ అని పురందేశ్వరి నిరూపిస్తున్నారు. పురందేశ్వరి 370 కోట్లు వేరు..ఆర్టికల్ 370 వేరని గమనించాలి.ఆమె 2024 వరకూ అదే పార్టీలో ఉంటారని ఏపీ బీజేపీలో ఎవరైనా చెప్పగలరా? రాజకీయ కక్షసాధింపు అంటూ చంద్రబాబు అరెస్టును రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నేనునేరుగా ఒక ప్రశ్న అడుగుతున్నా. ఎన్టీఆర్ కూతురుగా కానీ, చంద్రబాబు వదినగా కానీ..లోకేశ్‌కి పెద్దమ్మగా కానీ మీరు రాసిన లేఖ సాక్షిగా ఒక్క నిజం చెప్పండి.చంద్రబాబుఅవినీతిపరుడా? కాదా? అనేది పురందేశ్వరి స్పష్టత ఇవ్వాలి ఆమె భర్త వెంకటేశ్వరరావు రాసిన పుస్తకంలో చంద్రబాబును అవినీతిపరుడు అన్నారు. .వ్యవస్థలను మేనేజ్ చేయడం అనే పదానికి అర్థం పురందేశ్వరి, లోకేశ్‌ల కలయిక, నిరూపి స్తున్నాయి. సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందుంది మేం వైనాట్ 175 అనే స్లోగన్‌తో ఎన్ని కలకు వెళ్తున్నాం. ఇచ్చినవి, ఇవ్వని హామీలను కూడా మా ముఖ్యమంత్రి నెరవేర్చారు. రాష్ట్రంలోని 87 శాతం కుటంబాలకు సంక్షేమ పథకాలు, ఇతర లబ్ధి చేకూరిందన్నారు. 2024 లో వైకాపా గతంలో కంటే ఎక్కువ సీట్లు సాధిస్తుందని, జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో బడుగు బలహీన వర్గా లకు మరింత గొప్పగా సేవలందిస్తామని అన్నారు. రానున్న రోజుల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటిపైనా మరింతగా దృష్టి పెడతామని అన్నారు. గతంలో పాతనెల్లూరులో 10కి 10 గెలిచాం. ఇప్పుడున్న కొత్త నెల్లూరు జిల్లాలో 8కి ఎనిమిది కూడా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేస్తు న్నాను. కావలి అభ్యర్థిగా రామిరెడ్డి ప్రతాప్ రెడ్డికి సీటు కన్ఫర్మ్ చేసా రని.కావలిలో తప్పక విజయం సాధిస్తామన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. 87 శాతం ప్రజలకు లబ్ధిచేకూరిందని అన్నారు.ఈ సమా వేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాకు చెందిన మంత్రి కాకాని గోవర్ధన్రెడ్డి,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, నగర మేయర్ జిల్లా చైర్మన్‌లతోపాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

రాష్ట్రానికి మోసం చేసిన బిజెపి, వాటికి మద్దతిచ్చే పార్టీలను ఓడించాలి :ఎంఏ గఫూర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అక్టోబర్ 2 తేదీ గాంధీ జయంతి నాడు మొదటి దళం రామాయపట్నంలో మొదలైన పాదయాత్రలు 3 తేదీ సీతారాంపురం మండలంలో 6వ తేదీ పొదలకూరు మండలం విరువూరు గ్రామంలో ప్రారంభమైన పాదయాత్రల 3 బృందాలు శనివారం సాయంత్రం 5 గంటలకు ఆత్మకూరు బస్టాండ్ వద్ద కలుసుకున్నాయి. అనంతరం ఆత్మకూరు బస్టాండ్ నుంచి నర్తకి సెంటర్ వరకు ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి పూలమాలలో వేసి రాష్ట్ర జిల్లా నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నర్తకి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలోసిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ మాట్లాడుతూ కేంద్రం ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం సీత కన్ను రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదా ఇవ్వక రాష్ట్రాన్ని మోసం చేసిందని, పోలవరం ఇంతవరకు పూర్తికాలేదని ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఏ రాష్ట్రంలో ఉండే మూడు పార్టీలు బిజెపికి జేబు పార్టీలు అయి బిజెపి చేసే ప్రతి పనికి మద్దతుపలుకుతున్నాయన్నారు.రాబోవు ఎన్నికల్లో రాష్ట్రానికి మోసం చేసిన బిజెపిని, బిజెపికి మద్దతు ఇచ్చే పార్టీలని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై ఈ ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేసే పరిస్థితి లేదని ప్రతిపక్షం కూడా అలాగే తయారైందన్నారుసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అసమానతలు లేని సమాజం కోసం సిపిఎం ఆధ్వర్యంలో బస్సు జాతను జరుపుతున్నామని ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. ఈ బహిరంగ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, కే అజయ్ కుమార్, మాదాల వెంకటేశ్వర్లు,గోగుల శ్రీనివాసులు, షేక్ రెహానా బేగం, డి అన్నపూర్ణమ్మ, షేక్ మస్తాన్ బి, జి నాగేశ్వరరావు, కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం పై ప్రజలలో ఆందోళన ఉంది.. - టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు : చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీయడంతో పాటు.. సూపర్ స్పెషాలిటీ వైద్యుల ఆధ్వర్యంలో చికిత్స జరగాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. చంద్రబాబు ఎంత బరువు ఉన్నారో తాము నేరుగా వచ్చి చూస్తామని అడగ్గానే మాట దాటవేసి ఫోన్కట్ చేసిన రవికిరణ్ చంద్రబాబు ఆరోగ్యం పై పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే తాట తీస్తాం సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి రాష్ట్ర ప్రజలంతా ఒక్కతాటిపై నిలబడి మిమ్మల్ని అధికారం నుంచి తలుపు కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.చంద్రబాబు ఆరోగ్యం పై రాష్ట్ర ప్రజల్లో ఆందోళన అనుమానం నెలకొంది కనుక చంద్రబాబు నాయుడు అరెస్టుపై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉంటే సరికాదు.. వెంటనే జోక్యం చేసుకోవాలి అని శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయ్ సాయి రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని.. వారు మాట్లాడే ఒక్కొక్క మాటకి భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలుజారీ చేసారు.నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్ లో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మీడియా సమావేశంలోనే జైలు శాఖ %ణఅస్ర% రవి కిరణ్ మాటలు నమ్మశక్యంగా లేవని ఆయన అనుమానం వ్యక్తం చేసారు.. జైల్లో ఉండే ఖైదీలతో పాటే చంద్రబాబును కూడా ట్రీట్ చేస్తామని డీఐజీ చెప్పడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.. వెంటనే ప్రెస్ మీట్ లో ఉండగానే డీఐజీ రవికిరణ్ కి ఫోన్ చేసి మాట్లాడారు.. చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు.. సూపర్ స్పెషాలిటీ వైద్యులతో ఆయనకు ట్రీట్మెంట్ చేయాలన్నారు.. చంద్రబాబు బరువు చెక్ చేసుకునేందుకు తనని రమంటారా అని అడగ్గా.. అయన మాట దాటేసి ఫోన్ కట్ చేసారు.. జైలు అధికారులతో పాటు జగన్మోహన్ రెడ్డి పై తమకు అనుమానం ఉందని.. హాని తలపెట్టాలని వారు చూస్తున్నారని కోటంరెడ్డి ఆరోపించారు.. సాక్షి పేపర్లో అటెండర్ గా పనిచేసే సజ్జన రామకృష్ణారెడ్డి ఒళ్ళు బలిసి మాట్లాడుతున్నారని.. రాబోయే మూడు నెలల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని.. అప్పుడు గుర్తుపెట్టుకోని మరీ వేటాడుతామని కోటంరెడ్డి హెచ్చరించారు.. చంద్రబాబు నాయుడుని కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబుకు హాని తల పెట్టాలని ప్రయత్నిస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, పిట్టి సత్యనారాయణ, భువనేశ్వర్ ప్రసాద్, కువ్వరపు. బాలాజీ, తిరుమల. నాయుడు,ప్రశాంత్, అమృల్లా, వెంకటేవరులు నాయుడు, రాంగిరి. సుబ్బు, నారాయణ పాల్గొన్నారు.

మత్స్య సంపదకు రూ.20 వేల కోట్లు :కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

విశాలాంధ్ర బ్యూరో: నెల్లూరు సింహపురి సేంద్రియ మేళాను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల, రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమశాఖమంత్రి సీదిరిఅప్పలరాజు శనివారం నెల్లూరు నగరంలోని వీఆర్సిమైదానంలో ప్రారంభించారు. తొలుత సేంద్రియ, మత్స్య ఉత్పత్తులు, ఆహార పదార్థాలు, చిరుధాన్యాల స్టాళ్లను మంత్రులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల ఆంధ్రప్రదేశ్లో మత్స్య రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తూ, అత్యధికంగా నిధులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 2500 కోట్ల రూపాయలతో ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ కు మంజూరు చేశామని, మరో రెండు ప్రాజెక్టులను మంజూరు చేయాలని ప్రజా ప్రతినిధులు కోరుతున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్లోనే అత్యధికంగా మత్స్యకారులు లబ్ధి పొందుతున్నట్లు చెప్పారు. కృష్ణపట్నం వద్ద ఫిషింగ్ జెట్టిని త్వరలోనే నిర్మించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ జాతికి అంకితం చేయడం జరుగుతుందని రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు.నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను ప్రపంచ మత్స్యకార దినోత్సవం రోజున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేస్తారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ 95 శాతం పూర్తయిందని, రామాయపట్నం మొదటి దశ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బీద మస్తాన్ రావు, జివిఎల్ నరసింహారావు,మత్స్య శాఖ కమిషనర్ కన్నబాబు,ఆప్మాప్ చైర్మన్ అనిల్ బాబు, ఇన్చార్జి కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఇన్చార్జి కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, మత్స్యకార సంక్షేమ సమితి నిర్వాహకులు పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం సుదర్శన హోమం

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మాలకొండలో వెలసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యవంతంగా, ఎటువంటి మచ్చ లేకుండా జైలు నుండి త్వరగా బయటకు రావాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఏగూరి చంద్రశేఖర్, కావలి పట్టణ 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, పార్టీ నాయకులు పులివర్తి రవీంద్ర, ఇరువురి సందీప్, ఇరువురి పిచ్చయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర బుచ్చిరెడ్డిపాలెం: నేటి నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్య నాయుడు తెలిపారు. 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అంతే ఎంత వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. దసరా ఉత్సవాలలో కామాక్షి అమ్మవారు తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను ప్రతిరోజు ఒక్కొక్క అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు .భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశా మన్నారు.ప్రతిరోజు సాయంత్రం దాతలచే ఉచిత ప్రసాద వితరణ జరుగుతుందన్నారు ఈ దశర ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఈవో గిరి కృష్ణ ఆయన కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు కరేడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర -ఉలవపాడు :మండలంలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాసులు తెలియజేశారు. బుధవారం సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా అండర్ 17,అండర్ 14 బాల బాలికల జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక పోటీలలో అండర్ 17 బాలికల ప్రకాశం జిల్లా జట్టుకు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పిన్ని మానస 9వ తరగతి చదువుతున్న వాయిల రోహిణి, కుమారి శిరీష బాలుర విభాగంలో 10వ తరగతి చదువుతున్న కారుమంచి యశ్వంత్, అండర్ 14 బాలికల జిల్లా జట్టుకు 9వ తరగతి చదువుతున్న కొండూరి కండిత ఎంపికయ్యారు.జరుగుమల్లి మండలం చిర్రికురపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ అండర్ 14 బాలుర ప్రకాశం జిల్లా జట్టుకు ఏడవ తరగతి చదువుతున్న కసుకుర్తి నిహాల్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన విద్యార్థులు వచ్చే నెలలో వివిధ జిల్లాల్లో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలలో ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసులు మరియు సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు స్టాఫ్ సెక్రటరీ కే. కృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.

వైసీపీరాక్షసపాలనకిచరమగీతం- మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని గోమతి క్యాంప్ కార్యాలయంలో 5,8, 15,40 డివిజన్ల పార్టీ నాయకులతో మాజీ మంత్రి పొంగూరు నారాయణ శనివారంసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడుకి ప్రపంచమంతా తోడుగా ఉందని... త్వరలోనే బయటకు వస్తారన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. 2024లో గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూవరపు బాలాజీ, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డు సైడ్ కాలువ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లోని 7వ వార్డు లో సైడ్ కాలువ లేక ఇ బ్బంది పడుతున్న స్థానికుల విబ్బందులు పడుతుండడం తో స్థానిక ఏడో వార్డు విశ్రాంతి ఉ ద్యోగి మన్నురూ అగ్బర్ గత నెల సెప్టెంబర్ 15న జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కి కొత్తపేట ఏడవ వార్డు లోని స్థానికులు గత 30 ఏళుగా తమ వీధికి సైడ్ కాలువ లేద ని దానివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ బాధ ను అర్జీ రూపంలో జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరిగింది.దాని కి స్పందించి శుక్రవారం ఆర్ డబ్లూఎస్ ఏఈ ఆంజనేయులు 7 వార్డుకి వచ్చి సైడ్ కాలువ నిర్మాణానికి ఎస్టిమేషన్ వేసి త్వరలో నిర్మిస్తామని తెలియజేసారని షేక్ మన్నూరు అక్బర్ భాష మ రియు వైసిపి కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సయాద్ తెలియజేశారు.

పెంచల కోనలో దసరా శరన్నవ రాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలసి యున్న పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవాస్థానంలో ఈ నెల 15 వ తేది ఆదివారం నుండి 24 వ తేది మంగళవారం వరకు జరుగు దసరా శరన్నవ రాత్రి మహోత్సవాలలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి పట్ట మహిషి శ్రీ ఆదిలక్ష్మి తాయారుకి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతుందని కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలియ జెసారు.

రోడ్డు నిర్మాణం కోసం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని 17వ డివిజన్లోని గీతాంజలి కాలేజీ రోడ్డు ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణం కోసం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, ఆదాల ప్రభాకర్ రెడ్డికివినతి పత్రం అందించారు. నెల్లూరులోని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో 17వ డివిజన్ కార్పొరేటర్ పెనేటి సుధాకర్ తో కలసి గీతాంజలి కాలేజీ రోడ్డు ప్రాంతానికి చెందిన పలువురు తమ ప్రాంతానికి అవసరమైన తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి వినతిపత్రం అందించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు తారు రోడ్డు నిర్మాణంకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక కార్పొరేటర్ పేనేటి సుధాకర్ కు సూచించారు. తాము అడిగిన వెంటనే గీతాంజలి కాలేజ్ రోడ్డు ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణం అంగికరించిన గౌరవ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆ ప్రాంతవాసులు తెలిపారు. అనంతరం గీతాంజలి కాలేజ్ రోడ్డు ప్రాంతంలో తారు రోడ్డు నిర్మాణంకు అన్ని విధాల సహకరించిన విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పవన్ కళ్యాణ్ బాటలోనే నడుస్తాం

విశాలాంధ్ర -నెల్లూరు సిటీ : రాష్ట్ర ప్రయోజనాల కోసం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పయనిస్తున్న బాటలోనే, తాము నడుస్తామని కార్యదర్శి గురుకుల కిషోర్ పేర్కొన్నారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో శనివారం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, కనకమహల్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ చక్కటి చిరు నవ్వుల సీఎం జగన్మోహన్ రెడ్డి అని విమర్శిం చారు. ఆయన మాటలు హుందాగాలేదని, కుటుంబాల, పెళ్లిళ్లపై విమర్శించడం తగదని హితవు పలికారు. మాట్లాడే మాటలు హుందాతనముతో ఉండాలని అన్నారు. సీఎం జగన్ మాట్లాడే మాటలు మహిళలకించపరిచే విధంగా ఉన్నాయన్నారు. తమ నేత పవన్ కళ్యాణ్ కు సీఎం క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకురాలు వీర మహిళా విభాగం కన్వీనర్ కోలా విజయలక్ష్మి , ఉపాధ్యక్షులు సుదీర్ బద్దిపూడి, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, బన్నీ, వర, తరుణ్, వర్షన్, బాలు, శీను, భాను, మౌనిష్, కేశవ, వీర మహిళలు రేణుక హైమావతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రజలపై అధిక భారమైన, పెరిగిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నినాదాలు చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని విద్యుత్ వాడకం పెరగకపాయినా ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై ప్రజలపై అధిక భారాలను మోపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులను చెల్లించినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6000 కోట్ల రూపాయల భారం వేసారని తెలిపారు. రాజకీయ అవినీతిపరులు కార్పొరేట్లు పాలకులు కుమ్మక్కై రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్ను బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారని అన్నారు. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా హిందూజా సంస్థకు 1200 కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే మురళి వై ఆనందం మోహన్ ఏఐవైఎఫ్ నాయకులు బొజ్జ చంద్రమోహన్ వెంకట్రావు ఏఐటీయూసీ నాయకులు దత్త రామారావు నరసయ్య సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, యనమల కొండయ్య, ఉప్పుటూరు మాధవరావు రాము ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రమణమ్మ, పులి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కంచం

విశాలాంధ్ర - కావలి: పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులు, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కిసాన్ మోర్చా కార్యదర్శిగా పనిచేసిన కంచర్ల మురళీకృష్ణ నాయుడు భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై అపార నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, మధుకర్, జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. రైతు సమస్యలపై ముందుండి పరిష్కారానికి కృషి చేస్తూ, భారతీయ జనతా పార్టీని బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తూ, ముందుకు పోతూ ప్రజలకు, రైతులకు అండగా ఉంటామని అన్నారు. భారతీయ జనతా పార్టీకి నిబద్ధత కలిగిన సేవకుడిగా పని చేస్తానని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తానని ఆయన తెలిపారు.

తల్లి జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : తల్లి జన్మదినం సందర్భంగా వారి కుమారులు, కుమార్తె శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన దివంగత భోగిరి సరోజనమ్మ 72వ జన్మదినం సందర్భంగా వారి కుమారులు బి.మోజస్ పాల్ (డిఎస్పీ), బి.అరుణ్ కుమార్ (ఇరిగేషన్ ఇంజనీర్), కుమార్తె బి.ప్రభావతి (ప్రభుత్వ డాక్టర్) సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఆమెకు నివాళులు అర్పించి, అనంతరం సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి. జాన్, బి. విన్సెంట్, రామక్రిష్ణ, సామాజిక కార్యకర్త యం.మాల కొండా రెడ్డి, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, బందుమిత్రులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మునీర్ జాన్

విశాలాంధ్ర - కావలి: జిల్లా వైఎస్సార్ టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్ జాన్ ను జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. వైఎస్సార్ టిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసు, రాష్ట్ర కార్యదర్శి శివశంకర్ రెడ్డి, రఘురామ రెడ్డి నేతృత్వంలో ఈ ఎంపిక జరిగింది. మునీర్ జాన్ మంచి మనిషి, మృదు స్వభావి, విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలను చక్కగా అర్థం చేసుకుని సమస్యల పరిష్కారంలో తమదైన శైలిని ప్రదర్శిస్తూ, వాటి పరిష్కారమే పరమావధిగా భావిస్తూ అహర్నిశలు కృషి చేస్తూ ఇప్పటికే చాలా సమస్యలకు పరిష్కారం చూపించటం జరిగింది. శనివారం తన ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన మునీర్, తనకు అవకాశం కల్పించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు.

పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 అభిషేకం, గం.10.30.లకి కళ్యాణోత్సవం,మరియు సాయంత్రం గం.5.30.లకు చెంచులక్ష్మీ, ఆదిల క్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చర ణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర ధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువం టి లోటుపాట్లు లే కుం డా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొ దలగు కార్య క్రమాలు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వ హణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్య వేక్ష ణలో జరి గాయి. అదేవిధంగా తే దీ 15.10.2023 నుండి 24. 10.2023 వరకు దసరా శరన్న వరాత్రులు అత్యంత వైభవ ముగా విద్యుత్ దీపాలంకరణ, ప్రత్యేక పూజలు,వివిధ రూపాల లో 9 రోజులు అమ్మవారు భక్తు లకు దర్శనం విస్తారు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని జనార్ధన్ రెడ్డి తెలియ జేసారు.

అంకమ్మ తల్లికి రూ. 5,00116 విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : అంకమ్మ తల్లి ఆలయ పున నిర్మాణానికి 500116 రూపాయలు విరాళం ఇచ్చిన ఇంటూరి నాగేశ్వరరావు అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , ధర్మపత్ని సౌజన్య దంపతులు 5,00,116 రూపాయల చెక్కు ను కమిటీ సభ్యులు దివి లింగయ్య నాయుడు, మాదాల మాల్యాద్రి లకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈరోజు ఉదయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నేతలు పాల్గొన్నారు.

మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి నువ్వేం చేసావ్

విచ్చలవిడి అవినీతి, అక్రమాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్..
ఎమ్మెల్యేకి తెలియకుండానే ఇసుక, మట్టి దోచుకెళుతున్నారా ?
నీ రాజకీయ క్రీడలో ఇంకెంత మందిని బలి చేస్తావ్ ?
రెచ్చగొట్టి, గొడవలు సృష్టించే మనస్తత్వం ఎవరిదో అందరికీ తెలుసు
2024లో నిన్ను ఓడించి, ఇంటికి పంపిస్తా
కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - కందుకూర్ రూరల్ : కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లా నుంచి వేరు చేసిన విషయంలో, ప్రజలకు తీరని అన్యాయం చేసిన ద్రోహి మానుగుంట మహీధర్ రెడ్డి అని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు. ఆ విషయంలో ఆయనను కందుకూరు ప్రజలు ఎప్పటికీ క్షమించరని, రాబోయే ఎన్నికలలో ఆయనకు బుద్ధి చెప్పబోతున్నారని స్పష్టం చేశారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడిన నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీ అవినీతికి సాక్షాలివిగో అంటూ పత్రికలలో వచ్చిన కథనాల క్లిప్పింగులను చూపించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ 30 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే మహీధర్ రెడ్డి, 50 ఏళ్ల చరిత్రలో ఎవరూ చేయలేనంతగా, కందుకూరు ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపడంలో ఎమ్మెల్యే తెర వెనుక కథ నడిపారని విమర్శించారు. కేవలం ఎమ్మెల్యే ఆర్థిక ప్రయోజనాల కోసమే ప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. మహీధర్ రెడ్డి రాజకీయ జీవితంలో కేవలం ఆయన, ఆయన అనుచరులు మాత్రమే బాగుపడ్డారు తప్ప, ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదన్నారు. స్వప్రయోజనాల కోసం ఎన్నికల సమయంలో కొన్ని సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం, గొడవలు సృష్టించి లబ్ధి పొందడం మహీధర్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎమ్మెల్యే రాజకీయ క్రీడలో వెంకటాద్రిపాలెం లాంటి అనేక గ్రామాలు ఎంతో నష్టపోయాయని, ఆ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. గతంలో కందుకూరు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన బీసీ వర్గానికి చెందిన బూర్సు మాలకొండయ్యను, ఇదే పెద్ద మనిషి ఎన్ని ముప్పు తిప్పలు పెట్టారో, అప్పట్లో అందరూ గమనించారని చెప్పారు. 1994లో రాళ్లపాడు ప్రాజెక్టు ఎందుకు తెగిపోయిందో, దాని వెనుక ఎవరి హస్తం ఉందో ప్రజలు ఇంకా మరిచిపోలేదని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రాజకీయంగా తమను ప్రశ్నించే ముందు, ఎమ్మెల్యే ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి, ఎలా వచ్చారో గుర్తు చేసుకుంటే మంచిదని నాగేశ్వరరావు హితవు పలికారు. ఈ నాలుగున్నరేళ్ల నుంచి నియోజకవర్గంలో ఇసుక, మట్టి, మద్యం, రేషన్ బియ్యం మాఫియాలు విచ్చలవిడిగా దోచుకుంటుంటే, నాకేం తెలియదని ఎమ్మెల్యే బుకాయించడం విడ్డూరంగా ఉందన్నారు. మండలానికి ఒక చోట బాస్ ను ఏర్పాటు చేసి, వారి ఆధ్వర్యంలో అవినీతి, అక్రమాలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. మన్నేరు, పాలేరు నుంచి ప్రతి రోజు వందల ట్రిప్పుల ఇసుక తరలించి అమ్ముకుంటున్నారని, ఏ చెరువుకు వెళ్ళినా మీ అవినీతి గుంతల రూపంలో కనిపిస్తుందని మండిపడ్డారు. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ నేతలు కోట్లు దోచుకుతిన్నారని, వారంతా భవిష్యత్తులో జైలుకు పోక తప్పదని నాగేశ్వరరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లు ముట్టుకుంటే షాక్.. వామపక్షాల అధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రంలో ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కోట్టే పరిస్థితి వచ్చిందని, పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో కావలి బ్రిడ్జి సెంటర్ నుండి కరపత్రాల పంపిణీ చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి చేతగానితనం స్వార్ధ ప్రయోజనాలతో విద్యుత్ రంగం కుదేలు అయిందని, తమది పేదల ప్రభుత్వం, పెత్తాందారులపై తమ పోరాటం అని చెబుతూ ప్రజలపై భారాలు వేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాల్సిన సమయం అసన్నమైందన్నారు. కేంద్రం అదేశాల మేరకు విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్, ట్రూ అప్, కస్టమర్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అధిక భారం మెపుతుందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ఇప్పుడు వసూళ్లు చేయటం సమంజసము కాదని, విద్యుత్ చార్జీలు వెంటనే రద్దు చేయాలన్నారు. కరెంట్ ఛార్జీలు తగ్గించాల్సినదిపోయి అదనపు చార్జీలు వసూళ్లు చేయటం దారుణం అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కరెంట్ చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపిందని, సర్ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన భారాలను వేంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె నాగరాజు, రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దమ్ము దర్గాబాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి పి పెంచలయ్య, సిపిఐ న్యూడెమ్నోక్రసి కార్యదర్శి కరవది బాస్కర్, సిపిఐ మంఎల్ లక్ష్మి రెడ్డి, స్త్రీ విముక్తి నాయకురాలు శ్యామల, నరసింహారావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో 30వేల మెజార్టీతో గెలుపు ఖాయం : కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - కావలి: రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం మరలా విజయం సాధించి ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రెండవ సారి అధికారం చేపట్టడం ఖాయమని, కావలి నియోజకవర్గంలో 30వేల మెజారిటీ తో తన గెలుపు ఖాయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పై ఉన్న నమ్మకంతో ముందుగానే కావలి ఎమ్మెల్యే వైసిపి అభ్యర్ధిగా ప్రకటించడం జరిగిందని అందుకు ఆయనకు కృత్ఞతలు తెలుపుతున్నామన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను పనిచేయడం జరిగిందన్నారు. నెల్లూరు లో జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తన పేరును ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించడం జరిగిందన్నారు. పార్టీ సస్పెండ్ చేసిన వ్యక్తితో కొంతమంది సమావేశానికి రావడం జరిగిందని, వారు మాకు ఎలాంటి వ్యతిరేఖం కాదని, వారు కూడా వచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండమ్మ, జడ్పిటిసి జంపాని రాఘవులు, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి నారాయణ, ప్రసాద్ నాయుడు, ఎస్.సాయి కుమార్, కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు.. నగర ఎమ్మెల్యే హామీ

విశాలాంధ్ర -(కార్పొరేషన్) నెల్లూరు : నెల్లూరు నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఏపీఎంఎఫ్ అడహక్ కమిటీ జిల్లా కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్లు శ్రీహరి, మహమ్మద్ రఫీ , నయీమ్ ఖాన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ ను కలిసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్ట్ భవన్ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలంటూ వినతి పత్రాలు అందజేశారు. అనిల్ కుమార్ యాదవ్ స్పందిస్తూ ప్రెస్ క్లబ్ నిర్మాణానికి భూమి కేటాయిస్తామని, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నిర్మాణం కూడా కొనసాగిస్తామని తెలిపారు. జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆమంచర్ల వద్ద భూమి ఉందని అక్కడ గవర్నమెంట్ వాల్యుకు జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై కలెక్టర్ను కూడా కలిసి వినతిపత్రం ఇవ్వాలని ఆయన సూచించారు. త్వరలోనే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులకు నువ్వేసిన స్థలాలు ఇచ్చేందుకు అవసరమైన భూమి కొనుగోలుకు తానే నిధులు సమకూరుస్తానని అనిల్ కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో విలేకరులంతా హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వెంకటేశ్వర్లు, నరసింహారావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన రోల్ ప్లే, ఫోక్ డాన్స్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇందుకూరుపేట మండలం, పల్లిపాడులో ప్రభుత్వ డైట్ యందు రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి పాత్ర పోషణ, జానపద నృత్య పోటీలు విజయవంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ, జనాభా విద్య విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 13 డైట్ల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించినట్లు, ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిల్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడుతారని తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్థాయిలో రోల్ ప్లే విభాగంలో ప్రథమ స్థానం జి.ప్ర.ప ఉన్నత పాఠశాల, ఆత్మకూరు, ద్వితీయ స్థానం ప్రభుత్వ ఉన్నతపాఠశాల, పల్లిపాడు పొందినట్లు, అలాగే ఫోక్ డాన్స్ విభాగంలో మొదటి స్థానం జి.ప్ర.ప.ఉ.పాఠశాల, వావిళ్ళ, రెండవ స్థానం మం.ప్ర.ప. ప్రాథమికోన్నత పాఠశాల, నిడిముసలి, తృతీయ స్థానం జి.ప్ర.ప.ఉ.పాఠశాల, విందూరు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్కె.వెంకటేశ్వరరావు, కార్యక్రమ ఇన్ఛార్జ్ యస్.బోయదాస్, ఉపన్యాసకులు డి.నర్సింగరావు, కె.విజయచంద్ర, యస్.శివ, కె.షఫీ అహ్మద్, సురేష్, న్యాయ నిర్ణేతలు మేరీ మంజుల, ప్రసాద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కోస్తాంధ్ర సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : ఈ నెల 20వ తేదీన గుంటూరు కేంద్రంగా జరగనున్న దక్షిణ కోస్తాంధ్ర సదస్సు ను జయప్రదం చేయ డం కోసం కందుకూరు నియోజకవర్గంలో ప్రకాశం జిల్లా కో-కన్వీనర్ అత్యాల శరత్ మాదిగ అధ్యక్షతన కందుకూరు మండల కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికీ ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్ రావినూతల కోటి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను ఎ,బి,సి,డి లుగా వర్గీకరించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మొదలై 30 సంవత్సరాలు అవుతుంది. 2004 నవంబర్ 5న ఎస్సీ వర్గీకరణ తాత్కాలికంగా నిలిపివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు మనం చేయని పోరాటం లేదన్నారు. ఉసురుపాటి బ్రహ్మయ్యమాదిగ నాయకత్వంలో పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో-కన్వీనర్ గౌడుపెరు మరియదాస్ మాదిగ, కొండపి ఇన్చార్జి రేణమాల మాధవ మాదిగ, సీనియర్ నాయకులు ఎండ్లూరి చిన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ గుడ్లూరు గౌడుపెరు కృష్ణ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఉలవపాడు మండల కో-కన్వీనర్ ఎండ్లూరి మనోహర్ మాదిగ, గౌడుపెరు ప్రసాద్ మాదిగ, జడ భాస్కర్ మాదిగ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తా

ముత్తుకూరు-విశాలాంధ్ర : వీరప్రాంత మత్స్యకారుల అభివృద్ధికి కేంద్రం నుండి అవసరమైన సాయాన్ని అందజేస్తామని కేంద్ర మత్స్య, పాడి పరిశ్రమ, పశుసంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాల తెలిపారు. సముద్ర తీర ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ల స్థితిగతులు, మత్స్యకారుల జీవన విధానం, మౌలిక సదుపాయాల కల్పన కోసం చేపట్టిన సాగర్ పరిశ్రమ పరిశీలనలో భాగంగా ఆయన చెన్నై నుండి కృష్ణపట్నం పోర్టు వరకు జలమార్గం ద్వారా పర్యటించారు. పోర్టుకు చేరుకోగానే కోర్టు అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అప్పటికి కృష్ణపట్నం పోర్టుకు చేరుకున్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర శాఖ , పశుసంవర్ధక శాఖమంత్రి సిదిరి అప్పలరాజు, పోర్టు సీఈవో జి జె రావు , పిఆర్ఓ డి జి వేణుగోపాల్, వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్లు ఆయనకు పుష్పగుచ్చంతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణపట్నం పోర్టులో జరుగుతున్న వాణిజ్య వ్యాపారాలపై ఆయన పోర్టు అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుండి కృష్ణపట్నం గ్రామంలోని రాంనగర్ చేరుకున్న కేంద్ర మంత్రి రాష్ట్ర శాఖ మంత్రిలు అక్కడ మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. అందరూ వేటకు వెళతారా లేదా అన్న వివరాలను కూడా మసికారులను అడిగి కేంద్రమంత్రి తెలుసుకున్నారు. అందుకు రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అప్పలరాజు బదిలీస్తూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని విధంగా వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. కృష్ణపట్నం తీరంలో ఫిషింగ్ జెట్టి ఏర్పాటుకు కృషి చేస్తు న్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బీద మస్తానావు, జీవీఎల్ నరసింహారావు, ఆప్కాబ్ చైర్మన్ అనిల్ బాబు, ఇన్చార్జి కలెక్టర్ కుర్మా నాథ్, జెడి నాగేశ్వరరావు, స్థానిక మత్స్యకార సంఘ నేతలు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికడుదాం

ప్రియదర్శిని మహిళామండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి

విశాలాంధ్ర - కావలి : మానవ అక్రమ రవాణాను అరికడుదామని ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి పేర్కొన్నారు. మూమెంట్ ఇండియా వారి సౌజన్యంతో గ్రామ జ్యోతి సొసైటీ వారి సూచనల మేరకు వాక్ ఫర్ ఫ్రీడమ్ అనే కార్యక్రమాన్ని శనివారం ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బి అధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల నుండి బుడంగుంట రైల్వే గేటు వరకు వాక్ ఫర్ ఫ్రీడమ్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా విచ్చేసిన ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, డాక్టర్ కర్నాటి రోహిత్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ముందుగా మానవ అక్రమ రవాణా నిర్మూలనకై ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ రవికుమార్, డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ మహిళలు, సమాజంలో అణగారి వర్గాల ప్రజలు అక్రమ రవాణాకు గురికాకుండా వెట్టి చాకిరికి, వృత్తుల పేరుతో, విద్య, ఇతర రవాణాల పేరుతో ఉండటాన్ని నిర్మూలించడం కొరకు ఇలాంటి చైతన్య కార్యక్రమాలు అవసరమన్నారు. క్లిష్ట సందర్భాల కోసం హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్స్ 1098, 181 లను ప్రతి ఒక్కరూ వారి ఫోన్లో లింక్ చేసుకొని ఇతరులకు సహాయ పడడానికి సహకరించాలని తెలియజేశారు. అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్, కళాశాల డైరెక్టర్ జానకిరామ్, లాయర్ సాయి ప్రసాద్, స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, జమీర్, రఫీ అహమద్, బ్రహ్మయ్య, దామా మధుసూదన్ రావు, రమేష్, టి.సి.మాల్యాద్రి నాయుడు, విఎంఎస్ఆర్ మాలి, శారద, లోకసత్తా మాలకొండారెడ్డి, జనవిజ్ఞాన సభ్యులు శారద, కల్యాణి, హరనాద్ రావు, సాయి తేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవారి ఆకలి తీరుస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆకలికి అందరూ బంధువులే అనే నినాదంతో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఈ రోజు దాతల సహాయంతో పేదవారికోసం కందుకూరులో నిస్సహాయులైన వారిని గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందించడం జరిగింది. ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హాఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషుద్దీన్, పాల్గొన్నారు.

చార్జీలు తగ్గించేంతవరకు పోరాటం:సిపిఐ నేత రామరాజు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పెంచిన కరెంటు చార్జీలు తగ్గించే వరకు పోరాటం చేస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ నగరసమితి ఆధ్వర్యంలో పప్పుల వీధి నుండి స్టోన్ హౌస్ పేట వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈనెల16 తేదీ వరకు పోరాటాలు చేస్తామని సిపిఐ సీనియర్ నాయకులు వి.రామరాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎన్నికల తర్వాత అధికార దాహంతో ఇచ్చిన హామీలు మర్చిపోవడం సిగ్గు చేటన్నారు. ఉచిత కరెంటు ఇస్తానని నమ్మబలికి ఇవాళ స్మార్ట్ కరెంట్ మీటర్ల పేరుతో సర్వీస్ ఛార్జీలు సర్చార్జీలు విధిస్తూ ప్రజలపై దినపు భారాన్ని మోపుతున్నారని ఆయన విమర్శించారు . ఈరోజు సామాన్య మానవుడు తన ఇంటికి అయిన కరెంటు చార్జీలకు అదనంగా ఈ ఈ మొత్తాన్ని కట్టలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ స్మార్ట్ మీటర్ల తయారీ బాధ్యత ఆదానికి అప్పగించి ప్రజల సొమ్ము దోచుకోవడానికి ప్రయత్నాలు చేసున్నాడు. బిజెపి తానా అంటే తందానా అనే జగన్మోహన్ రెడ్డికి తను చేసే తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లి కరెంటు చార్జీలు తగ్గేవరకు పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెప్పి 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు నగర నాయకులు వాటంబేటినాగేంద్ర,ముక్తియార్,లీలామోహన్, ప్రత్యూష్, సతీష్,గిండి శివ కుమార్, సుబ్రమణ్యం, ఏఐటియుసిజిల్లాఅధ్యక్షులు పి.జిలానీఖాన్, యం. రమణారెడ్డి, చెన్నయ్య, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.